# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 50 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 2 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా?

**మోదీ 12 ఏళ్ల పాలన, మా 12 నెలల పాలనపై**

**చర్చకు సిద్ధమా? అన్న ముఖ్యమంత్రి**

**రూ.15 లక్షలు పంచుతామన్న మోదీ**

**ఒక్కరికైనా ఇచ్చారా అని నిలదీత**

**పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్న**

**ఏ సెంటరైనా వస్తాం: రేవంత్ రెడ్డి సవాల్**



హైదరాబాద్ జూన్ 1 (ప్రభాత ఉదయం)

మోదీ 12 ఏళ్ల పాలన, మా 12 నెలల పాలనపై చర్చకు సిద్ధమా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రూ.15 లక్షలు పంచుతామన్న మోదీ ఒక్కరికైనా ఇచ్చారా అని నిలదీత. పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్న. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన, తెలంగాణలో కాంగ్రెస్ 12 నెలల పాలనపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా అని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సవాల్ చేశారు. ఏ సెంటర్ అయినా, ఎప్పుడైనా, తాను, దామోదర రాజనర్సింహ వస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో, లోక్ సభ ఎన్నికల సమయంలో మోదీ ఇచ్చిన హామీలపై చర్చించుదామని ఆయన అన్నారు. అధికారంలోకి వస్తే విదేశాల్లోని నల్లధనం తీసుకొచ్చి దేశంలోని పేదలకు పంచుతా నని నరేంద్ర మోదీ అధికారంలోకి రాక ముందు చెప్పారని, కానీ

..మిగతా 2లో



ముస్లిం ఓట్ల కోసమే

## సిందూర్‌పై విమర్శలు

**మమతపై అమిత్ షా ఫైర్**

**మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ జూన్ 1 (ప్రభాత ఉదయం)

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు

..మిగతా 2లో



రష్యా వైమానిక స్థావరాలపై

## ఉక్రెయిన్ దాడి

**40కి పైగా రష్యన్ బాంబర్ ప్లేన్స్ ధ్వంసం**

**రష్యా దాడిలో 12 మంది ఉక్రెయిన్ సైనికులు మృతి**

న్యూఢిల్లీ జూన్ 1 (ప్రభాత ఉదయం)

మూడేళ్లుగా సాగుతున్న యుద్ధంలో తొలిసారి ఉక్రెయిన్, రష్యాపై పెద్ద ఎత్తున డ్రోన్లతో విరుచుకుపడింది. నాలుగు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 40కిపైగా రష్యా బాంబర్ ప్లేన్లు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. రష్యా భూభాగంలోకి వందల కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లి ఉక్రెయిన్ దాడి చేయడం ఇదే తొలిసారని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. తొలుత ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన దాడుల్లో 12 మంది సైనికులు మృతిచెందారు.

### పక్కా ప్రణాళికతో దాడి

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఇరు దేశాలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకుంటూనే ఉన్నారు. తాజాగా ఉక్రెయిన్, రష్యా వైమానిక స్థావరాల లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేసింది. దీనితో రష్యాకు

..మిగతా 2లో



ఎనిమిది రాష్ట్రాలు.. 15 ప్రాంతాలు..

## ఏకకాలంలో ఎన్ఐఏ తనిఖీలు

న్యూఢిల్లీ జూన్ 1 (ప్రభాత ఉదయం)

జాతీయ దర్యాప్తు సంస్థ దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. వీటిలో ఢిల్లీ, ముంబై, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు చెందిన నివాస గృహాలు, ఆఫీస్‌లు వీటిలో ఉన్నాయి. ఎన్ఐఏ తనిఖీల సందర్భంగా పలు ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సీజ్

..మిగతా 2లో

నేటి నుండి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

## స్లాట్ బుకింగ్



**"స్లాట్"తో పెరిగిన రిజిస్ట్రేషన్లు**

**రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్ మేధా**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ బ్యూరో. జూన్ 1 (ప్రభాత ఉదయం):

రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్థవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్

..మిగతా 2లో

12 ఏండ్ల తెలంగాణం...

## తల్లి సోనియమ్మకి రుణం!

**టీపీసీసీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మనోగతం**

హైదరాబాద్, జూన్ 1(ప్రభాత ఉదయం): నిక్కచ్చిగా నిర్ద్వంద్వంగా చెప్పాలంటే తెలంగాణ ఆశలు, ఆకాంక్షలన్నీ నీళ్లు... నిధులు... నియామకాలు మహత్తర ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నినాదాలు. ఒక సామాజిక తెలంగాణ కావాలని కేవలం భౌగోళిక భౌతిక తెలంగాణ మాత్రమే కాదని కదనం నడిచింది. అప్పుటి ఉమ్మడి రాష్ట్రంలో యువత, నిరుద్యోగుల పోరాటం, ఆత్మ బలిదానాలను ఆగాలన్న సదుద్దేశంతో తల్లి సోనియమ్మ తెలంగాణను ఇచ్చింది. సామాజిక తెలంగాణ సాకారం చేసి ఆ తల్లికి తెలంగాణ సమాజం రుణం తీర్చుకోవాల్సి ఉన్నది. వెరసి, కోటి గొంతుకల తెలంగాణ... ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారం అయింది. ఫ్రెంచ్, రష్యా, అమెరికన్, క్యూబా విప్లవాలకు సరిసమానమైన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు తెలంగాణలోని ఒక కుటుంబానికే పరిమితం అవడం అత్యంత బాధాకరం. రాష్ట్ర ఆవిర్భావం



తర్వాత కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు వచ్చిన కొలువులే తప్ప తెలంగాణ బిడ్డలకు ఒరిగిందేం లేదన్నది సర్వత్రా తెలిసిందే. 12 ఏండ్ల తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబానికి కరెన్సీ కట్టలు, కాసులు, కనకపు వర్షం తప్ప... ఎవరికీ ఏం రాలేదన్నదీ అక్షరసత్యం. పదేండ్ల కారు పాలనలో కర్షకులు, కార్మికుల, కలం పట్టుకొని చదివిన విద్యార్థులు, జర్నలిస్టుల జీవితాల్లో కలవరం తప్ప మరొకటి లేకుండేది. ఆ పదేండ్ల పాలనలో పేపర్ లీకేజీలు కోర్టు కేసులతో నిరుద్యోగ యువత ప్రాణాలతో కేసీఆర్ కుటుంబ సభ్యులు ఫుడ్ బాల్ గేమ్ ఆడారు. పిట్టల్లా యువత, విద్యార్థులు చనిపోతుంటే... అహంకారపు మాటలే తప్ప... ఎటువంటి భరోసా లభించలేదు. కేసీఆర్ నిర్లక్ష్యపు ధోరణి వల్ల, ఒక్కటి అంటే ఒక్క కాంపిటేటివ్ ఎగ్జామ్ కూడా రాయకుండానే లక్షలాది మంది ఉద్యోగ అర్హతకు అవసరమైన వయస్సును కోల్పోయిన దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియామకాలతో తెలంగాణ అంతటా కొలువుల జాతర సాగుతున్నది. 17 నెలల కాలంలోనే దాదాపు 50 వేల మందికి పైగా కొత్త కొలువుల్లో చేరడం దేశ చరిత్రలోనే ఒక అరుదైన రికార్డు. ఇదే విషయం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి తన ఏడాది పాలనలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని ఘంటాపథంగా

..మిగతా 2లో



దేశంలో 3,758కి చేరిన

## కరోనా కేసులు

**ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువే.. అయినా అప్రమత్తంగా ఉండాలి: ఐసీఎంఆర్**

న్యూఢిల్లీ జూన్ 1 (ప్రభాత ఉదయం)

దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 1న ఉదయం 8గంటల వరకు దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలోనే 1400 కేసులు ఉండగా

..మిగతా 2లో

చరిత్రను చెరిపేస్తున్న

## బంగ్లా ప్రభుత్వం

**కరెన్సీ నోట్లపై నుంచి "జాతిపిత" ఫోటోని తీసేసిన యూనస్ సర్కార్**

బంగ్లాదేశ్ జూన్ 1, (ప్రభాత ఉదయం)

బంగ్లాదేశ్ నెమ్మదిగా తన చరిత్రను మరిచి పోతోంది. పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యం సాధించడానికి

..మిగతా 2లో



ఈశాన్య రాష్ట్రాల్లో

## మెరుపు వరదలు

**32 మంది మృతి**

హిమాచల్ ప్రదేశ్ జూన్ 1 (ప్రభాత ఉదయం)

నైరుతి రుతుపవనాలు ముందస్తు రాకతో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడ మెరుపు వరదలు సంభవించి, కొండచరియలు విరిగిపడి 24 గంటల్లో కనీసం 32 మంది ప్రాణాలు కోల్పోయారు. అరుణాచల్ ప్రదేశ్,

..మిగతా 2లో



## నేడు రాజేంద్రనగర్ వ్యవసాయ కలశాల ఆడిటోరియం ఆవరణలో

# నాణ్యమైన విత్తనాల పంపిణీ

బుద్వేల్, జూన్1(ప్రభాత ఉదయం): ఈ నెల 2వ తేదీన మద్యాహ్నం 2:30 గంటలకు రాజేం ద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ఆదివారం అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య లు పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేస్తారన్నారు.

**విత్తన వారోత్సవాలలో బాగంగా..**

ముందుగా ప్రకటించిన మాదిరిగా, విత్తన వారోత్సవాలలో భాగంగా జూన్ 3వ తేదీ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ కేంద్రాల నుంచి రైతులకు వివిధ పంటల విత్తనాలను అందజేయడం జరుగుతుందన్నారు. వరి, కంది, మొక్కజొన్న, పెసర, మినుము, ఆముదం, చిరుధాన్యాల పంటలకు సంబందించిన సుమారు 8500 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా రైతులు పరిమిత వనరులతో పరిమితంగా పంపిణీకి సిద్ధంగా ఉన్న నాణ్యమైన విత్తనాలను ఈ విత్తన వారోత్సవాలలో భాగంగా సంబదిత కేంద్రాల నుంచి జూన్ 3వ తేదీ నుంచి కొనుగోలు చేయవచ్చన్నారు.

**విత్తన విక్రయి, పంపిణీ కేంద్రాలు ఇవే :**

రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం లో వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంటాయని, వాటి



కోసం 9440225385 నెంబర్ లలో సంప్రదించవచ్చన్నారు.
రాజేంద్రనగర్ లోని విత్తన పరిశోధన సాంకేతిక కేంద్రంలో వరి విత్తనం అందుబాటులో ఉం టుందని, 8639975840 నెంబర్లో లో సంప్రదించి విత్తనాలు తీసుకోవచ్చన్నారు.
పాలెం ప్రాంతీయ పరిశోధనా కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రంలో వరి, జొన్న, కంది, ఆముదం విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9705069580 నెంబర్ లో సంప్రదిచవచ్చన్నారు.
కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రంలో వరి అందుబాటులో ఉంటుందన్నారు. దాని కోసం 9492396001 నెంబర్ లో సంప్రదించాలన్నారు.
తాండూర్ వ్యవసాయ పరిశోధన స్థానంలో కంది, జొన్న, కుసుమ విత్తనాలు అందుబాటులో ఉంటాయని, వాటి కోసం 9885040499 నెంబర్ లో సంప్రదించవచ్చన్నారు.
వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వరి, కంది, పెసర విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9010756465 నెంబర్ లో సంప్రదించాలన్నారు.
మధిర ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, వైరా కృషి విజ్ఞాన కేంద్రాలలో వరి, పెసర, మినుము, వరి అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9652204006 నెంబర్లో సంప్రదిం చాలన్నారు.
తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం లో వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9849822270 నెంబర్ లో సంప్రదించాలన్నారు.
జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వరి, నువ్వుల విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటికోసం 9701592326 నెంబర్ లో సంప్రదించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



నాణ్యమైన వరి విత్తనాలు

## శుభోదయం పేరుతో

# బీఆర్ఎస్ నాయకుల బస్తీ పర్యటన



ఆపో్క కాలనీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్‌లు అర్హులైన వాళ్లకి ఎప్పుడు ఇస్తారు అంటూ ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఎస్ వెంకటేశ్ తదితరులు



ఈ చెత్తను శుభ్రం చేయరా... అంటు ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### ఆపో్క కాలనీలో డబుల్ బెడ్ రూమ్ లు పేదలకు ఎప్పుడిస్తారని ప్రశ్నించిన నాయకులు

### కాలనీలలో పారిశుధ్య పనులు పట్టవా అంటు అధికారులకు ప్రశ్న

బుద్వేల్, జూన్1(ప్రభాత ఉదయం): "శుభోదయం" పేరుతో మైలార్దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేశ్ బస్తీలలో పర్యటిస్తున్నారు. ఆదివారం మైలార్దేవుపల్లి డివిజన్ అపో్క కాలనీలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో కలసి ఆయన అపో్క కాలనీలో పర్యటించి ప్రజలనుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలు నివాసం ఉండే స్కో కాలనీ (ఆదర్శ కాలనీ) లో రోడ్లకిరువైపులా చెత్త చెదారంతో నిండిపోయి ఉందని, ఆ చెత్తను ఎత్తరా.. ? అంటు అధికారులను ప్రశ్నించారు. చెత్త ఉండటం వల్ల ఇక్కడి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వాపోయారు. మంచినీటి పైపు లైన్ లు ఇంటింటికి వేయాలని జల మం డలి అధికారులను కోరారు. నల్లాలన్ని ఒకే చోట ఉండటంతో వర్షాలు పడినప్పుడు, డ్రైనేజీ కాలువలు లీకేజీ ఏర్పడి మంచినీటి పైపులైన్లోకి మురుగునీరు కలిసే ప్రమాదం ఉందన్నారు. ఇక్కడ రోడ్లు కూడా అద్వాన్నంగా ఉన్నాయన్నారు. లింక్ రోడ్లనన్నింటిని కలుపుతు రోడ్డు వేయాలన్నారు. చిన్న చిన్న ప్యాచ్ వర్కును చేపట్టాలన్నారు.

**డబుల్ బెడ్ రూమ్ లు ఎప్పుడిస్తారు ?**

। ఆపో్క కాలనీలో 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం అప్పటి మేయర్ బొంతు రామ్మోహన్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగి పనులు ప్రారంభించుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నత్తనడకన నిర్మాణం జరుఉగుతున్నారాయన్నారు. ఆరు సంవత్సరాలు పూర్తవుతున్న నేటికి ఆ ఇండ్లు పూర్తి కాలేదన్నారు. ప్రజా ప్రతినిధులు మేల్కొని అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి డబుల్ బెడ్ రూమ్లను నిర్మించి అర్హులైన వారికి ఇచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, నాయకులు నోముల రాము యాదవ్. బండ రాజేశ్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, మైసిరెడ్డి, ఎడ్లకాడి సూర్యం. జి.రాజు ప్రవీణ్, చిరంజీవి. రాజు, కొంపల్లి జగదీశ్, సరిత మహేశ్, భూదేవి, అరుణారెడ్డి, వెంకటరమణ, అశోక్ కుమార్, సునీల్, భాస్కర్, కార్తీక్ ముదిరాజ్, రిషీ తదితరులు పాల్గొన్నారు.



శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2011-2012 బ్యాచ్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజేంద్రనగర్,జూన్01(ప్రభాత ఉదయం) ఏరా నేస్తం ఎలా ఉన్నావ్..! ఎంత కాలం అయ్యిందిరా మనం కలిసి..చాలా మారిపోయావ్..ఇప్పుడు ఎక్కడ ఉంటున్నావ్..ఏం చేస్తున్నావ్ అంటూ ఆత్మీయంగా పూర్వ విద్యార్థులు సందడి చేశారు.పూర్వ విద్యార్థులంతా ఒక్క చోట చేరడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన వేడుకలో పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి బాల్యంలో గడిపిన నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..సుదీర్ఘ కాలం అనంతరం బాల్యమిత్రులు కలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేనిదని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమానికి అనూష,మీనాక్షి,గౌతమి, రాధ,మాధవి, సాయికుమార్,శివసేన,శి వప్రసాద్, దినకర్, ప్రశాంత్,పరమేష్,తిరుమలేష్ లు నిర్వాహణ బాధ్యతలను చేపట్టారు.ఈ కార్యక్రమంలో నాటి ప్రిన్సిపల్ అరుణ,ఉపాధ్యాయులు ప్రసన్నలక్ష్మి,కవిత, రాజశ్రీ, హేమలత, సుజాత, పద్మ శ్రీ,కరుణ,శాస్త్రీ,పద్మ రాఘవల్లి, కృష్ణమూర్తి,షైనీ ప్రసన్న,విజయ్ కుమార్, బుద్ధాదేవ్, చెన్నయ్య,వినోబా చారి,వెంకటేశ్వర్లు, ప్రస్తుత ప్రిన్సిపల్ కిషన్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్గొండ చౌరస్తా వద్ద

# సివరేజ్ సమస్యకు చెక్

**రాత్రింబవళ్లు కొనసాగుతున్న పనులు**

మలక్ పేట్, జూన్ 1 (ప్రభాత ఉదయం) జలమండలి అధికారులు నగరంలోని మలక్ పేట వద్ద పైప్లైన్ పనులు వేగవంతంగా చేపడుతున్నారు. నల్గొండ క్రాస్ వద్ద 20 సంవత్సరాల క్రితం వాననీటి కాల్వకు సీవరేజ్ పైప్ లైన్‌ను కలిపారు. అయితే గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పూటికతీత పనులు చేయలేదు.. దీంతో తరచూ మురుగు సమస్య తలెత్తుతుంది.అయితే ఈ సమస్య గత వారం రోజులుగా ఎక్కువ కావడంతో ట్రాఫిక్ కు ఆటంకంగా మారింది. దీంతో అధికారులు జిహెచ్ఎంసి, జలమండలి, ట్రాఫిక్ అధికారులు సందర్శించారు. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా 450 మిల్లీమీటర్ల దయామీటర్‌తో కూడిన ప్యారలల్ లైన్ పనులను మొదలు పెట్టిన జలమండలి మొత్తం 125 మీటర్ల లైన్‌లో 80 మీటర్ల పనులు నేడు రాత్రికి పూర్తి చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది కాకుండా పనులు చేపట్టారు. మిగితా పైప్ నిర్మాణం పనులు రేపు రాత్రి ప్రారంభించి పూర్తి చేస్తే ఈ ప్రాంతంలో సీవరేజ్ సమస్య తలెత్తదు.



పైప్ లైన్ పనులు చేపడుతున్న జలమండలి అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న సీ పీ ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

## దోపిడి, పీడన, అక్రమాలకు వ్యతిరేకంగా సీపీఐ నిరంతర పోరాటం: పాలమాకుల జంగయ్య

బుద్వేల్, జూన్1(ప్రభాత ఉదయం): దోపిడి, పీడన, దౌర్జన్యం, అక్రమాలకు వ్యతిరేకంగా సీపీఐ గడిచిన వంద సంవత్సరాలుగా పోరాటం చేస్తునే ఉందని, ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. రాజేంద్రనగర్ మండల సీపీఐ 16వ మహా సభలు ఆదివారం బుద్వేల్ లో గల సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్) లో పార్టీ రం గారెడ్డి జిల్లా సమితి సభ్యుడు జే ఆనంద్ గౌడ్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ, వంద సంవత్సరాలలోకి అడుగు పెడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడిందన్నారు. ప్రభుత్వాలకు, కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. వామపక్ష అర్బన్ నక్సలైట్ ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొం తుకలను నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్తులను చం పడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు మోహరించి యుద్ధ వాతావారణం నెలకొల్పడం బాధాకరమన్నారు. మావోయిసులతో చర్యలు జరిపి పరిష్కారం చూపాలని ఆయన కోరారు. రాబోయే కాలంలో పేదల పక్షాన పోరాటం చేసి పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాం డ్ చేయనున్నట్టు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ప్రజలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు రాబోయే రోజులలో సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి వెనుకాడేది లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుస్తకాల నర్సింగరావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఓ యాదయ్యలు మాట్లాడారు.

**21 మందితో రాజేంద్రనగర్ మండల నూతన కమిటీ :**

రాజేంద్రనగర్ మండల సీపీఐ కార్యదర్శిగా కె. నర్సింహ్మారెడ్డి, సహాయ కార్యదర్శిగా విజయానంద్ రెడ్డి, షఫీ లను మహ సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహ సభలలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ఎ రియాజ్, బాల్రాజు, నర్సింహ్మా, వనంపల్లి జైపాల్ రెడ్డి, ఎస్.మల్లేశ్, సదానందం గౌడ్, స్వామి శంకరయ్య, బాబురావు, పాండు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శిగా నియమితులైన కె నరసింహ రెడ్డి, జె. ఆనంద్ గౌడ్‌లు



శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ లను ప్రదానం చేసిన నిర్వాహకులు

## యువతకు సాంకేతిక విద్యపై

# అవగాహన కల్పించడం మంచిది

**దేశాల భూపాల్**

బుద్వేల్, జూన్1(ప్రభాత ఉదయం): యువతకు సాంకేతిక విద్యపై అవగాహన కల్పించడానికి శిక్షణ తరగతులు నిర్వహించడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ అన్నారు. నవ యువ యూత్ క్లబ్ ఆధ్యక్షుడు ఎర్వ కుమారస్వామీ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు మైలార్దేవుపల్లి డివిజన్ బావనరుషీనగర్ లోని మార్కండేయ ట్రస్టు భవన్ లో యువతకు కంప్యూటర్ శిక్షణ కార్యక్రము నిర్వహించారు. ఆ శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిపికేట్ల ను అందజేశారు. ఈ సందర్భం గా జరిగిన సమావేశంలో దేశాల భూపాల్ మాట్లిడుతు, కంప్యూటర్ కోర్సుల శిక్షణలు యువతకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు దోహదపడతాయన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మరిన్ని జరగాలన్నారు. కార్యక్రమంలో నవ యువ యూత్ క్లబ్ కు చెందిన జి.శ్రీనివాస్, తెలం గాణ రాష్ట్ర సేవా భారతి కిషోరీ వికాస్ కార్యదర్శి జయప్రద, తెలంగాణ పద్మశాలి సుమం ఉ పాధ్యక్షులు ఎర్వ సత్యనారాయణ, కార్యదర్శి కాశిగాక యాదగిరి, రంగారెడ్డి జిల్లా పద్మశాలి య వజన సంఘం అధ్యక్షుడు కొంపల్లి జగదీశ్, హెమలత, గుర్రం తిరుపతమ్మ, ఐ లక్ష్మీ, స్వప్న, భారవి, గాయిత్రి. దినేశ్, జగదీశ్, బుషికేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ లీకై మంటలు

గద్వాల ప్రతినిధి,జూన్ 1(ప్రభాత ఉదయం)గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపించాయి. ఈ సంఘటన గద్వాలలో చోటుచేసుకుంది. గద్వాల పట్టణం రెవెన్యూ కాలనీలో నివసిస్తున్న కులదీప్ నయ్యర్ ఇంట్లో ఆదివారం ఉదయం సిలిండర్‌కు వాచర్ ఫేయిల్ అయి గ్యాస్ లీకైంది. అది గుర్తించకుండా స్టవ్ ముట్టించడంతో సిలిండర్ వద్ద మంటలు వ్యాపించాయి. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



లీకైన గ్యాస్ సిలిండర్ మంటలు మారుతున్న అగ్నిమాపక సిబ్బంది

# మందుబాబులకు అడ్డగా మారిన ప్రభుత్వ పాఠశాల

గద్వాల ప్రతినిధి, జూన్ 1 (ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండలంలోని కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందుబాబులకు అడ్డగా మారింది. విద్యను నేర్పించే పాఠశాలలోనే ఆకతాయిలు మందుతాగి సీసాలను పాఠశాల ప్రాంగణంలోనే వదలేస్తున్నారు. వేసవి సెలవులు ఉండటంతో ఆకతాయిలు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పోలీస్ అధికారులు స్పందించి మందుబాబులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫహీమ్ ఖురేషి పై తప్పుడు ప్రచారం నిర్వహించిన తెలుగు స్క్రైబ్, ఎన్ఎండీహెచ్ రిపోర్టలపై కేసులు నమోదు

బుద్వేల్, జూన్1(ప్రభాత ఉదయం): తనపై అసత్య ప్రచారం నిర్వహిస్తున్న యూ ట్యూబ్ చానల్ లు తెలుగు స్క్రైబ్, ఎన్ఎండీహెచ్ నిర్వాహకులపై తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ ( టీఎంఆర్ఐఎస్) వైస్ చైర్మన్ మహ్మద్ ఫహీమ్ ఖరేషీ శనివారం రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో తెలుగు స్క్రైబ్ నిర్వాహకులు, ఉప్పల్ కు చెందిన గౌతమ్, ఎన్ఎండీహెచ్ నిర్వాహకులు, టోలిచౌకి కి చెం దిన వసీమ్ లను పిలిపించి మాట్లాడారు. వారు తప్పును ఒప్పుకోవడంతో బీఎన్ఎస్ 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో మాట్లాడుతూ, తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూ ట్యూబ్ చానల్స్ అయిన తెలుగు స్క్రైబ్, ఎన్ఎండీహెచ్ రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలని శనివారం ఫహీమ్ ఖురేషి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కేసులు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

# కాసులిస్తేనే రేషన్ కార్డుకు మోక్షం

### కొత్త రేషన్ కార్డుకు ఓ రేటు, పేర్లు పొందరచడం తొలగించడానికి ఓ రేటు

### తహసీల్దార్ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్ల ఇష్టారాజ్యం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 1 (ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్ ల ఇష్టారాజ్యంగా మారింది. కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం స్వీకారం చుట్టిన నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయాల్లో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ లు కాసులిస్తేనే కొత్త కార్డులకు మోక్షం అన్నచందంగా మారింది. దేవుడు కరుణించిన పూజారీ కరుణిస్తలేదనట్లు ఎనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరుకు కరుణించిన, కార్యాలయాల్లో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ లు కరుణిస్తలేరన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ, అధికారుక పలుకుబడి ఉన్న వారికి ఒకే రోజులో రేషన్ కార్డు మంజూరు అవుతోంది. కామన్ మ్యాన్ కు మాత్రం రోజులు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది ఇలా ఉంటే ఆపరేటర్ లు కొత్త రేషన్ కార్డుకు ఓ రేటు, పాత రేషన్ కార్డుల్లో నేమ్ అడిషన్ (పేర్లు పొందపరచడం), పేర్లో తొలగింపు, పేర్లు కరెక్షన్ లకు ఇలా ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు అర్హులు ఆరోపించారు. తహసీల్దార్‌ల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఆపరేటర్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా మండలాల ప్రజలు మండిపడుతున్నారు.







#### కొత్త రేషన్ మంజూరు ప్రకియా ఇలా....

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అర్హుల నుంచి కొత్త రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించింది. అప్పట్లో ప్రజాపాలనలో స్వీకరించిన అప్లికేషన్ ఫామ్ లు సంబంధిత అధికారులు ఆన్ లైన్ లో నమోదు చేసి అప్రూవ్ చేశారు. మరి కొందరికి రేషన్ కార్డు మంజూరు కాకపోవడంతో అర్హులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మీ సేవా సెంటర్ ల్లో ఆన్ లైన్ లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించింది. దీంతో రేషన్ కార్డు కోసం అర్హులు మీ సేవా సెంటర్ లకు బారులు తీరుతున్నారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులు రెవెన్యూ అధికారుల పంచనామ ద్వారా ఎంఆర్ఓ ఆఫీస్ లోని కంప్యూటర్ ఆపరేటర్ లకు దరఖాస్తు ఫారాలు అందజేస్తున్నారు. అక్కడ ఆపరేటర్ మీ సేవా ఆన్‌లైన్ ద్వారా వచ్చిన ప్రతి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హులై సభ్యుల పేర్లను ఆమోదిస్తారు. ఆపరేటర్ ఆన్ లైన్ లో అప్రూవ్ చేసిన తర్వాత ఎంఆర్ఓ లాగిన్ లో అప్రూవ్ తర్వాత జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయంలో అప్రూవ్ చేస్తారు. ఈ ప్రక్రియ కొనసాగడానికి వారం పట్టొచ్చు, నెల పట్టవచ్చు.... అప్పటి వరకు రేషన్ కార్డు మంజూరు కోసం అర్హులు వేచి చూడాలి. అర్హులకు రేషన్ కార్డు మంజూరు అయ్యేది లేనిది ఆన్ లైన్ లో స్టేటష్ చూసుకొని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఆయా మండలాలో వందల కొద్ది దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

#### కంప్యూటర్ ఆపరేటర్‌ల వసూళ్ల పర్వం

మీ సేవా ఆన్‌లైన్ ద్వారా వచ్చిన ప్రతి పెండింగ్ దరఖాస్తులను కంప్యూటర్ ఆపరేటర్ లు పరిశీలించి అర్హులై సభ్యుల పేర్లను ఆమోదిస్తున్నారు. రేషన్ కార్డుల ఆమోదానికి ఆపరేటర్ లకు ఎంతో కొంత ఇయాల్సిందే అని ఆపరేటర్లు నానుడు దోరణి ప్రదర్శిస్తున్నారు. ఒక్కోరేషన్ కార్డు లబ్దిదారుల నుంచి రూ.200-1,000 వరకు వసూళ్లు చేస్తున్నారని అర్హులు ఆరోపించారు. నేమ్ అడిషన్ కు ఓ రేట్, తొలగింపునకు ఓ రేటు, కొత్త రేషన్ కార్డుకు మరో రేటు ఇలా ధర ఫిక్స్ చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు, మల్దకల్, అయిజ, ఇటిక్యాల, అలంపూర్, తదితర మండలాలో కంప్యూటర్ ఆపరేటర్ లు వసూళ్ల పర్వం కొనసాగుతోంది. ఇటిక్యాల మండలానికి చెందిన ఓ మహిళ రేషన్ కార్డులో పేరు తొలగింపునకు కంప్యూటర్ ఆపరేటర్ కు రూ.500 ఇచ్చిన ఇప్పటికి తొలగించలేదని బాధితులు ఆరోపించారు. ధరూర్ మండలంలో కొత్త రేషన్ కార్డు అర్హుల నుంచి కంప్యూటర్ ఆపరేటర్ రూ.500 వసూళ్లు చేశారని బాధితులు పేర్కొన్నారు. గద్వాలలోని కంప్యూటర్ ఆపరేటర్ ఓ వ్యక్తి రూ.500 ఇచ్చేంత వరకు ఆన్ లైన్ లో అప్రూవ్ చేశాడంటూ బాధితులు ఆరోపించారు. ఇలా కంప్యూటర్ ఆపరేటర్ లు బహిరంగానే వసూళ్లకు పాల్పడుతున్న సంబందిత అధికారులు నివారించకపోవడం కొసమెరుపు. ఇకనైన జిల్లా ఉన్నతాధికారులు అక్రమాలు లేకుండా రేషన్ కార్డు మంజూరు చేయాలని అర్హులు కోరుతున్నారు.

# నేలకొరిగిన భారీ వృక్షం

గద్వాల ప్రతినిధి, జూన్ 1 (ప్రభాత ఉదయం)ధరూర్ మండలంలోని జాంపల్లి, కోతులగిద్ద గ్రామాల మద్య ఉన్న ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం ఓ భారీ వృక్షం విరిగి పడింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు తోడు ఆదివారం సాయంత్రం గాలీవాన భీభత్సానికి వృక్షం నేలమట్టమైంది. ఇది ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. కాగా రోడ్డుకు అడ్డంగా భారీ వృక్షం పడిపోవడంతో సుమారు రెండుగంటల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక గ్రామస్థులతో పాటు వాహనదారులు చెట్టుకొమ్మలను తొలగించడంతో రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. చెట్టు విరిగిపడే సమయానికి ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.





రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్ కార్యాలయం

## గద్వాల జిల్లాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు

# ఘనంగా ఏర్పాట్లు

### వేడుకలకు హాజరుకానున్న ఏపీ జితేందర్ రెడ్డి

### ముఖ్య అతిథిగా...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్1(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ , ప్రభుత్వ సలహాదారు. ఎ.పి. జితేందర్ రెడ్డి హాజరుకానున్నారు.



పూజలు చేస్తున్న గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి

# స్కంద షష్టి పురస్కరించుకొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 1(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలో ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో స్కంద షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆదివారం పంచామృత అభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. అదేవిధంగా శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షులు వైన్డింగ్ బి.రాములు,గురుస్వామి మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కమిటీ మెంబర్స్ శ్రీనివాస్ యాదవ్,ఆర్ సత్యనారాయణ, టి కె మణికంఠ సాయినాథ్ కుమార్ఆలయం కమిటీ డైరెక్టర్ మధమతి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు వైండింగ్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవ పథకాలకు ఎంపికైన

# జిల్లా పోలీసులు





గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 1 (ప్రభాత ఉదయం) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ%శీ% జూన్ 2 తేదీ పురస్కరించుకొని 2025 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లోని వివిధ విభాగాలలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉత్తమ, కఠిన , సేవ పతకాలకు ఎంపిక చేయడం జరిగింది. జోగుళా%శీ%బ గద్వాల్ జిల్లా నుండి వివిధ హోదాలో ఉన్న ఆధికారులు వారి విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవ, ఉత్తమ సేవ పతకానికి ఎంపిక అయినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. ఉత్తమ సేవ పతకానికి టి.వెంకట్రాములు ఎ. ఎస్సై ధరూర్ పోలీస్ స్టేషన్ ( ప్రస్తుతం ఎస్సై %జ×ణ) % టి. ఆంజనేయులు %ూ=ా×% పోలీస్ సాయుధ దళ కార్యాలయం,సేవ పతకానికి అర్. రాజవర్ధన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ ,టి. అమరనాథ్, హెడ్ కానిస్టేబుల్ ఆలంపూర్ పోలీస్ స్టేషన్. లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా నుండి ఉత్తమ సేవ , సేవ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేశారు. విది నిర్వహణను బాధ్యత తో నిర్వహించిన వారికి డిపార్ట్మెంట్ లో తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని, జిల్లా పోలీస్ యంత్రాంగం అంత కూడ తమ విధులను భాధ్యతగా నిర్వర్తించి మరింతగా ప్రజల మన్ననలు పొందుతారని ఆకాంక్షించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608